క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం నగరంలోని టౌన్‌–1 సెక్షన్ గాంధీచౌక్ 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న 11 కేవీ గుట్టల బజార్ విద్యుత్ లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు వంటి పనుల కారణంగా మంగళ వారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంత రాయం ఉంటుందని ఖమ్మం టౌన్‌–1 ఏఈ మౌల్విక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గాంధీచౌక్, మోహన్ రోడ్, సుందర్ టాకీస్ రోడ్, జహీర్ పుర తండా, వాసవీ నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంత రాయం ఉంటుందని, వినియోగాదారులు సహకరించాలని ఏఈ కోరారు.

నేటి నుంచి స్తంభాద్రి ఆలయంలో బ్రహ్మోత్సవాలు

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మంలోని శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మంగళ వారం నుంచి ఐదు రోజుల పాటు బ్రహ్మోత్స వాలు జరగనున్నాయి. ఈమేరకు మంగళ వారం ఉదయం 5:30 గంటలకు కార్యక్రమా లకు శ్రీకారం చుడతారు. తొలిరోజు ఉత్సవాల ప్రారంభం, బుధవారం సుదర్శన యాగం, 4వ తేదీన శ్రీ నృసింహ స్వామి జయంతి వేడు కలు, 5వ తేదీన మూల విరాట్‌కు కలశా భిషేకం, స్వామి వారి కల్యాణ మహోత్సవం, 6వ తేదీన శ్రీ సుదర్శనయాగం, మహా పూర్ణా హుతి ఉంటాయని ఈఓ కొత్తూరు జగన్మోహన్ రావు తెలిపారు.

'కంటి వెలుగు' ప్రారంభం



కళ్లద్దాలు అందజేస్తున్న మేయర్ నీరజ

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 42వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ నీరజ మాట్లాడుతూ.. నగరంలోని ప్రతి డివిజన్‌లో ఏర్పాటు చేస్తున్న శిబిరాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేటర్ పాకాలపాటి విజయనిర్మల, డాక్టర్ పవన్, డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'కొత్తపల్లి'కి సత్కారం



జ్ఞాపిక అందిస్తున్న నిర్వాహకులు

ఖమ్మంగాంధీచౌక్: తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక, ఎస్‌వీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి హైదరాబాద్ పటాన్ చెర్వులో నిర్వహించిన జాతీయ సాహిత్య సంబరాల్లో ఖమ్మం నగరానికి చెందిన కవి కొత్తపల్లి కృష్ణారావును నిర్వాహకులు సత్కరించారు. కృష్ణారావు అందించిన కవితా సంకలనానికి ఎంపిక కాక తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక అధ్యక్షుడు పీఆర్ఎస్ఎస్ఎన్ మూర్తి, ప్రధాన కార్యదర్శి ఎం.నారాయణరావులు మెమెంటో అందించి సత్కరించారు.

నగరంలో సినిమాలు

తిరుమల	పీఎస్‌–2
వినోద	విరూపాక్ష
సాయిరాం	ఈవిల్ డెడ్ రైజ్
ఆదిత్య	ఏజెంట్
శ్రీనివాస	ఏజెంట్
సుందర్	విద్యార్థి

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	16	బచ్చలికూర	2
వంకాయ	20		10
బెండకాయ	20	పాలకూర	3
పచ్చిమిర్చి	46		10
కాకర	36	చుక్కకూర	2
సోరకాయ	12		10
బీర	50	తోటకూర	2
దొండ	20		10
పొట్లకాయ	40	గోంగూర	2
చిక్కుడు	70		10
గోరుచిక్కుడు	36	మెంతికూర	5
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	25	కొత్తిమీర	1
ఆలుగడ్డ	22		15
చామగడ్డ	50	పుదీన	1
క్యారెట్	30		15
క్యాప్సికం	50	-ఖమ్మం వ్యవసాయం	

త్యాగాలు వృథాకానీయం

ఘనంగా మేడే వేడుకలు

- వాడవాడలా పార్టీ జెండా ఆవిష్కరణలు

ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మండలాల్లో సోమవారం పలు రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నాయకులు, ప్రజాప్రతినిధులు పార్టీ కార్యాలయాలు, మండల కేంద్రాల్లో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల జెండాలను ఎగురవేసి శ్రమ జీవుల హక్కులకై అసువులు బాసిన అమరులకు అరుణ రుణ వందనాలు సమర్పించారు. వారి త్యాగఫలం, కర్మఫలం వృథాకానీయమంటూ బైక్ ర్యాలీ, ప్రదర్శనలు చేపట్టారు. అంతేకాక భారతదేశంలో కార్మిక హక్కులను చట్టబద్ధం చేసి, కార్మికుల హక్కులకై పోరాడిన కార్మక సంస్కర్తలను స్మరించుకుని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



రఘునాథపాలెం: పాటివారిగూడెం గ్రామంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు



కామేపల్లి మండలం తిమ్మరావుపేటలో యూసీసీఆర్ఐ (ఎంఎల్) నాయకుల ప్రదర్శన



ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో.. 327 యూనియన్ ప్రతినిధులు



రఘునాథపాలెం: బూడిదంపాడులో పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో..



నేలకొండపల్లి: చెరువుమాధారంలో మాట్లాడుతున్న సీటు నాయకుడు కే.వీ.రెడ్డి



ఖమ్మం సహకారనగర్: పాత మున్సిపాలిటీ వద్ద నినాదాలు చేస్తున్న ఐఎన్‌టీయూసీ నాయకులు



తిరుమలాయపాలెం: పిండిప్రోలులో మాట్లాడుతున్న ప్రజాపంథా నాయకులు



ఖమ్మంరూరల్: గోళ్లపాడులో జెండావిష్కరణ చేస్తున్న ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్ నాయకులు



ఖమ్మంఅర్బన్: గాంధీచౌక్‌లో వేడుకలు నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు



ఖమ్మంగాంధీచౌక్: విద్యుత్ యూనియన్ ఆధ్వర్యంలో..



ఖమ్మంమయూరిసెంటర్: సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ర్యాలీ



ఖమ్మం సహకారనగర్: ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో..



ఖమ్మం వైద్యవిభాగం: పెద్దాస్పత్రిలో.. ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో వేడుకలు



ఖమ్మంమయూరిసెంటర్: రోటరీనగర్‌లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..



ఖమ్మం మామిళ్లగూడెం: ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో..

కార్యదర్శుల సమ్మెకు పార్టీ నేతల సంఘీభావం



మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకురాలు మాధవీరెడ్డి

తిరుమలాయపాలెం: తిరుమలాయపాలెంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు పలు పార్టీల నాయకులు సోమవారం మద్దతు ప్రకటించి సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రామసహాయం మాధవీరెడ్డి, బీఎస్పీ జిల్లా నాయకుడు మట్టి నాగేశ్వర రావు సమ్మెకు మద్దతు తెలిపి ప్రభుత్వం కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

సమ్మర్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీనివాస్

ఖమ్మం అర్బన్: నగరంలోని పాండురంగాపురం హైస్కూల్‌లో స్పోర్ట్స్ సమ్మర్ క్యాంప్ ద్వారా అందిస్తున్న ఖోఖో, కబడ్డీ శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం అర్బన్ ఎంఈఓ ఎం.శ్రీనివాస్ అన్నారు. సోమవారం పాఠశాలలో సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో 4వ డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, స్థానికులు యల్లయ్య, హుస్సేన్, పీఈటీ తదితరులు పాల్గొన్నారు.

పలువురికి 'రాయల' పరామర్శ

కూసుమంచి: అనారోగ్యాలతో బాధపడుతున్న పలువురిని సోమవారం టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు పరామర్శించారు. జుజుల్‌రావుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ముదిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, తురకగూడెం గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్ము రోషయ్యను పరామర్శించి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నాయకన్‌గూడెం గ్రామానికి చెందిన గొల్లపూడి ఏడుకొండలు ఇటీవల మరణించగా ఆయన దశదిన ఖర్మలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కమిషనర్

ఖమ్మంమయూరిసెంటర్: కేఎంసీలో నిర్వహించే గ్రీవెన్స్‌కు వచ్చే ఫిర్యాదులను అధికారులు పరిశీలించి సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కేఎంసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో కమిషనర్ నగర ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించాక మాట్లాడారు. కాగా, 12 మంది నుంచి అందిన ఫిర్యాదులను ఆయా విభాగాల అధికారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ రాధికా గుప్తా, అసిస్టెంట్ కమిషనర్ మల్లీశ్వరి, ఆర్‌ఓ శ్రీనివాస్, ఈఈ కృష్ణాలాల్, ఆర్‌ఐలు లోకేష్‌కుమార్, కె.శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నగరంలోని రెస్టారెంట్లు, హోటళ్లు, షాపింగ్ మాల్స్‌ను శిక్షణ కలెక్టర్ రాధికగుప్తాతో కలిసి కమిషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫైర్ సేఫ్టీకి సంబంధించిన మిషన్లను ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏసీపీ సాయిరాం, ఇటికాల భాస్కర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, ఫైర్ ఆఫీసర్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ క్యాంపు..

మేడే సందర్భంగా కేఎంసీ పాత కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికుల కోసం నిర్వహించిన హెల్త్ క్యాంపు మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ ఆదర్శ్ సురభిలు ప్రారంభించి మాట్లాడారు. డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ మాలతి, వైద్యులు జి.శ్రీదేవి, ఎస్.చందన తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐటీలో అవగాహన సదస్సు



అవగాహన కల్పిస్తున్న శిక్షకుడు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాలలో ఎంబీఏ విద్యార్థులకు స్టాక్ మార్కెట్‌పై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శిక్షకులు సురేష్ విద్యార్థులకు స్టాక్ మార్కెట్ పనితీరువాటి భవిష్యత్ పరిణామాలపై అవగాహన కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ అండ్‌కరస్పాండెంట్ డాక్టర్ జి.ధాత్రి, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గంధం శ్రీనివాసరావు, అకడమిక్ డైరెక్టర్లు ఏవీవీ శివ ప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్, జి.సుభాష్‌చందర్, జె.రవీంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

'బొమ్మ'లో సైబర్ నేరాలపై..



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ఖమ్మం అర్బన్: నగరంలోని బొమ్మ ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ నేరాలపై సోమవారం అవగాహన సదస్సును ఖానాపురం హవేలి సీఐ టి.శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు కళాశాల వైస్ చైర్మన్ సత్యప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రస్తుత పోటీ ప్రపంచంలో పెరుగుతున్న సైబర్ నేరాల ఉచ్చులో పడకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్‌కు నివాళి

రఘునాథపాలెం: నగరంలోని జయనగర్‌కాలనీలోని నివాసంలో అనారోగ్యంతో మృతిచెందిన రఘునాథపాలెం హెడ్ కానిస్టేబుల్ వాంకుడోత్ వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సోమవారం ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, సీఐ రాజిరెడ్డి, ఎస్ఐ ఎం.రవి, సిబ్బంది పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతదేహాన్ని మృతుడి స్వగ్రామమైన కారేపల్లి మండలం గిద్దలవారిగూడెం తరలించి అంత్యక్రియలు నిర్వహించినట్లు ఎస్ఐ రవి తెలిపారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలి

కూసుమంచి/నేలకొండపల్లి/ఖమ్మంరూరల్: గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం, సీపీఎం, కాంగ్రెస్, ఏఐకేఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఈమేరకు కూసుమంచిలో జాతీయ రహదారిపై తెలంగాణ రైతు సంఘం, సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించగా.. అదనపు కలెక్టర్ హామీ మేరకు ధర్నాను విరమించారు. అంతేకాక నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో తడిసన ధాన్యాన్ని కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. అదేవిధంగా ఖమ్మంరూరల్ మండలం కస్నాతండాలో తడిసిన ధాన్యాన్ని సీపీఎం, ఏఐకేఎస్ నాయకులు సందర్శించి ధాన్యం రైతులకు ఎకరానికి రూ. 50వేలు, వాణిజ్య పంటలకు రూ.1లక్ష పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనేపథ్యంలో నేలకొండపల్లి మండలం అప్పలనరసింహాపురం రైతులు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు సంఘటితంగా సూర్యాపేట మార్కెట్‌కు ధాన్యాన్ని తరలిస్తున్నారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి ఎడవెల్లి రమణారెడ్డి, కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు మాట్లాడుతూ.. అకాల వర్షాలు కురుస్తున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, రైతులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కొనుగోళ్లు త్వరగా చేపట్టి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సన్మంతరావు, గురుమూర్తి, రాజు, గంగాధర్, వెంకటేశ్వరరావు, కర్ణబాబు, కాంగ్రెస్ నాయకులు మార్తి కోటి, గట్టిగుండ్ల విజయ్, తిరపతిరావు, భూచక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



కూసుమంచి: ఖమ్మం–సూర్యాపేట జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న నాయకులు, రైతులు

మాదిగలకు 20శాతం రిజర్వేషన్ పెంచాలి

ఖమ్మం మామిళ్లగూడెం: మాదిగలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మాదిగ హక్కుల దండోర రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, దళిత రత్న అవార్డు గ్రహీత కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దామాషా ప్రకారం మాదిగలకు 20శాతం రిజర్వేషన్ పెంచాలని కోరారు. తెలంగాణ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరుమీద ఏర్పాటు చేసిన సచివాలయం వలే ప్రతీ జిల్లాలో మాదిగలకు ప్రత్యేక భవనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాయకులు వీరస్వామి, కోటేశ్వరావు, శ్రీను, గురవయ్య, వెంకయ్య, నరేష్, వెంకన్న, సతీష్, నాగేశ్వరావు, మధు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కొరిపల్లి శ్రీనివాస్

మాన్వికి అదనపు కలెక్టర్ అభినందనలు

ఖమ్మంఅర్బన్: నెలనెలా వెన్నెల అనే సాంస్కృతిక కదంబంలో ఆదివారం రాత్రి మమత డెంటల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వెంకటేశ్వరరావు, అనితరావుల కుమార్తె జి.మాన్వి నృత్య ప్రదర్శన చేసి తన ప్రతిభ చాటుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ మధుసూదన్ జ్ఞాపిక అందజేసి అభినందించారు.



జ్ఞాపిక అందజేస్తున్న మధుసూదన్

పోస్టర్లు ఆవిష్కరించిన పొంగులేటి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పొంగులేటి

ఖమ్మంమయూరిసెంటర్: తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల విద్యార్థి నిరుద్యోగ భరోసా బస్సు యాత్ర పోస్టర్లను ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవితో కలిసి సోమవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. అనంతరం పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విద్యార్థి సంఘాల జేఏసీ చేస్తున్న పోరాటానికి తమ పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర విద్యార్థి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మిడతనపల్లి విజయ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ విద్యార్థులకు జరుగుతున్న అన్యాయంపై రాష్ట్రమంతట విద్యార్థులకు భరోసా కల్పించాలని ఉద్దేశంతో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ నుంచి ఈ నెల 3న ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ నాయకులు రెడ్డి శ్రీనివాస్, ముదిరాజ్, ఉరిబెండి వెంకట్‌యాదవ్, ఆంజనేయ ముదిరాజ్, కాంపాటి వెంకట్‌గౌడ్, వీరరాజు యాదవ్, మోహన్‌నాయక్, వినోద్, రమేష్, జనార్దన్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

ఆస్పత్రికి పోయేదెట్లా..?



నగరంలో ఆదివారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి ఖమ్మం జనరల్ ఆస్పత్రిలో పలుచోట్ల వర్షం నీరు నిలిచిపోయింది. అంతర్గత రోడ్లు గుంతలమయం కావటంతో ఇదిగో ఇలా వర్షపు నీరు నిలిచి ఆస్పత్రి ఆవరణమంతా మడుగును తలిపిస్తోంది. దీంతో వైద్య సేవలకు వచ్చే రోగులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ ఇబ్బంది ఎప్పుడు తప్పుతుందోనని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. - ఖమ్మం వైద్యవిభాగం

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 99591 24151 | ఖమ్మం-1 కె. సురేష్ - 90631 99777
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 | మధిర వీరబాబు - 98498 64638
వైరా ఐ. రాందాస్ - 98898 81843 | సత్తుపల్లి జి. బాబు - 79979 58225
టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

జి. నర్సింహారెడ్డి - 97054 44181
ఎన్. శేషయ్య - 99121 99148
ఎస్.కె. పాషా - 97054 44182
పి. నందకుమార్ - 90102 99957
ఎన్. జయరాజు - 96528 68642